# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 226 | వరంగల్ | ఆదివారం, 31 మే 2026 | పేజీలు : 02





# మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు

## ఉచిత బస్సులో ఆధార్ కార్డు అవసరం ఉండదు

**పాలకుర్తి వాణి, వరంగల్ :**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వ ప్రత్యేకంగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డుల జారీ చేయనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఆర్టీసీలో విద్యార్థులకు రాయితీ, ఉద్యోగులకు, ఇతరులకు నెలవారీగా సీజన్ పాస్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే తరహాలో మహాలక్ష్మిలకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక నుంచి ఆధార్ కార్డుకు బదులు స్మార్ట్ కార్డు చూపించాల్సి ఉంటుంది. స్మార్ట్ కార్డులు వచ్చే నెల 2వ తేదీ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలుత జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని, సాంకేతిక సమస్యలు పరిష్కరించుకొని జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కసరత్తు జరుగుతోంది. స్మార్ట్ కార్డుకు సంబంధించిన విధివిధానాలు ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని అధికారులకు ఇంకా అందలేదు. త్వరలో సమాచారం అందే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.





## నది జలలతో సోమేశ్వరునికి అభిషేకం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** చార్ధామ్ యాత్ర పరిపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యాంశర్మలు పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కి నది జలలతో అభిషేకాలు నిర్వహించారు. సోమేశ్వరునికి గంగోత్రి, యమునోత్రి నది జలలతో సోమేశ్వర స్వామికి విశేషాలు అభిషేకాలు జరిపించారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





## బాధిత కుటుంబానికి అమ్మ ట్రస్ట్ సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాపోలు వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించా రు.25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఆసరా ఇవ్వడం ఆత్మ సంతృప్తినిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి సహకారాన్ని అందించిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు చిదురాల గడ్డం శ్రీనివాస్ కి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,యువజన నాయకులు బైరు భార్గవ్, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## "ఉపాధి " కమిటీల ఏర్పాటుకు శ్రీకారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీ స్థాయిలో నిఘా పర్యవేక్షణ (విజిలెన్స్ మానిటరింగ్) కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉపాధి హామీ పథకంలో అవినీతికి అడ్డుకట్ట పడనుంది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎడవల్లి పాకాల ఎల్లయ్య ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎర్రబెల్లి వినయ్ రావు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్, వార్డు సభ్యులు వెలమ కంటి స్వప్న సతీష్, మామిండ్ల కవిత శోభన్ బాబు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడవల్లి టైలర్ యాకయ్య మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.



# ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- **రైతాంగానికి అండగా నిలిచిన ప్రభుత్వం**
- **కొడకండ్ల మార్కెట్‌లో వేగవంతమైన ధాన్యం కొనుగోళ్లు**



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ల బృందం మరోసారి నిరూపించింది. ఇటీవల కొడకండ్ల మండలంలో ధాన్యం కొనుగోళ్లలో ఏర్పడిన కొన్ని సమస్యలను వెంటనే గుర్తించి, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసి రైతులకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టింది. గతంలో గాలి, వర్షాల కారణంగా రైతులు పండించిన పంట తడిసిపోయిన సమయంలో ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంది. అదే విధంగా ఈసారి కూడా అధిక దిగుబడులు రావడం, బార్దానా మరియు రవాణా సమస్యల కారణంగా తాత్కాలిక ఇబ్బందులు ఎదురైనా వాటి పరిష్కారానికి ప్రభుత్వం వేగంగా స్పందించింది. ధాన్యం కొనుగోళ్లపై కొందరు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో మార్కెట్ డైరెక్టర్ల బృందం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించింది. వారి చొరవతో ఒకే రోజులో పలు లారీల ద్వారా ధాన్యం తరలింపు ప్రారంభమై, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతమైంది. అదనంగా ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు రెవెన్యూ, పోలీసు శాఖల సహకారాన్ని కూడా పొందారు. రైతుల సమస్యలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టారు. మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న బార్దానా వినియోగాన్ని పెంచి, ధాన్యం కాంటాలను వేగంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఇటీవల ఆందోళన వ్యక్తం చేసిన రైతులతో కూడా డైరెక్టర్ల బృందం మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తోందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరలో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు రైతులు డైరెక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ల బృందం మాట్లాడుతూ, రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మి ఆందోళనలకు దిగవద్దని కోరారు. ఈ ఏడాది అనుకూల వాతావరణం కారణంగా భారీగా ధాన్యం ఉత్పత్తి కావడంతో కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరిగినా, ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. తహసీల్దార్ అనిల్‌బాబు, ఎస్సై రాజు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, నారెడ్డి వెంకటరెడ్డి, వెంకన్న, ఈదయ్య పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా వారోత్సవాలు

పాలకుర్తి వాణి, పాలకుర్తి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం మహిళా సభ్యులు కలిసి పాలకుర్తి మండల సమైక్య నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . అతిథులుగా మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ హాజరై మాట్లాడారు . మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ 1.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు,.మహిళా సభ్యుల లోను బీమా ప్రమాద బీమా అమలు చేస్తుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల పంపిణీ, నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు కేటాయించారని పేర్కొన్నారు.సోలార్ యూనిట్లు నిర్వహణ, గోదాం నిర్మాణం, మహిళా సంఘాల భవన నిర్మాణం, ఇందిరమ్మ క్యాంటీన్లు. ఫర్టిలైజర్ షాపులు. ఫంక్షన్ హాల్ నిర్వహణ. అమ్మకు అక్షరమాల ఉల్లాస్ ప్రోగ్రాం స్త్రీ నిధి రుణాలు అందిస్తున్నారని తెలిపారు. బాలికల సంఘాలు, ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లాంటి కార్యక్రమాలు ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రుణాల వినియోగించుకోవాలని కోరారు. కుటుంబ జీవనోపాదులను ద్వారా కుటుంబాలను మెరుగుపరచుకోవాలని, 100% రికవరీ చేసుకొని ఎప్పటికీ మహిళా సంఘాల రుణాలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కారుపోతుల వెంకటేశ్వర్లు, మండల సమైక్య అధ్యక్షురాలు గుణగంటి భాగ్యలక్ష్మి, కార్యదర్శి బేజాడి సుమలత, కోశాధికారి , సీసీ లు శోభ, యాదగిరి, ఉమా, గ్రామ సంఘాల ప్రతినిధులు వివో ఏలు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యార్థికి ఉన్నత ఉద్యోగం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ విద్యాలయం పూర్వ విద్యార్థి దేవసాని రాము (తండ్రి: పోతన, బమ్మెర గ్రామం) ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ D. E. Shawలో ఇంజనీర్‌గా ఎంపికై, సంవత్సరానికి రూ. 31 లక్షల ప్యాకేజీతో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉద్యోగం పొందారు.ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.దేవసాని రాము మాట్లాడుతూ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సిద్ధార్థ విద్యాలయానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, ఉపాధ్యాయ బృందం,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341